జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 21 జూన్ 2026 పేజీలు : 14







## రైతుల హృదయాల్లో ఉత్తమ్‌కు ప్రత్యేక స్థానం

# మూడు నెలల్లో ప్రభుత్వ భవనాలు - ఉత్తమ్

**రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన**

**రూ.10 కోట్ల రోడ్డుకు ప్రారంభోత్సవం**

**అభివృద్ధిలో చింతలపాలెంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా - ఉత్తమ్**

**చింతలపాలెం, జూన్ 20 (ప్రజాజ్యోతి):**

చింతలపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బుగ్గ మాధవరం వద్ద రూ.394 కోట్లతో నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనులను శనివారం పరిశీలించిన మంత్రి, అనంతరం చింతలపాలెం మండల కేంద్రంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించిన మేళ్లచెరువు చింతిర్యాల బీటీ డబుల్ రోడ్డును ప్రారంభించారు.




## కొబ్బరి చెట్టుపై పిడుగు తృటిలో తప్పిన ప్రమాదం



**మునుగోడు, జూన్, 20, ప్రజా జ్యోతి,**

మునుగోడు పట్టణ సమీపంలో ఇండియన్ పెట్రోల్ బంకు పక్కన కొబ్బరి చెట్టు మీద పిడుగు. పడటంతో చెట్టు మీద అంటుకున్న మంటలుపిడుగు పడ్డ సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఉరుములు ఈదురుగాలులతో భారీ శబ్దం రావడంతో భయాందోళనకు గురైన గ్రామస్తులు.

## ఘనంగా ఇంటర్నేషనల్ యోగ డే

**ఆలేరు జూన్ 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం ఇంటర్నేషనల్ యోగ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు యోగా సనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ముత్యాలు, కోఆర్డినేటర్ రవీందర్, నందకుమార్ భారతి వెంకటేశ్వర్లు చానయ్య నాగమణి తదితరులు పాల్గొన్నారు.





## లోక్ అదాలత్ భారీ స్పందన

**హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు**

**హుజూర్ నగర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)**

లోక్ అదాలత్ కు ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని సిఐ చరమంద రాజు అన్నారు. పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడారు. పోలీస్ సర్కిల్ పరిధిలో ని ఐదు మండలాల పరిధిలో పెండింగ్ లో ఉన్న 280 ఐపీసీ కేసులు, 193 ఈ పెట్టి కేసులు, 150 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ప్రజలు చిన్నచిన్న కేసులకు పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం ద్వారా సమయం ధనం ఆదా చేసుకోవచ్చు అని అన్నారు. సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్ స్టేషన్లో నుంచి భారీగా ప్రజల వచ్చి వారి కేసులను పరిష్కరించుకున్నారని తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే రాష్ట్రం సుసంపన్నం -- మంత్రి దనసరి అనసూయ



# రైతుల హృదయాల్లో ఉత్తమ్‌కు ప్రత్యేక స్థానం

**గరిడేపల్లి,జూన్ 20 (ప్రజా జ్యోతి):**

మండలంలోని కల్మల్ చెరువు గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రైతులు స్వచ్ఛందంగా మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.గ్రామానికి వ్యవసాయ భూములకు రహదారి సౌకర్యాలు కల్పించి రైతుల సమస్యలను పరిష్కరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభివృద్ధికి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బచ్చలకూరి కృష్ణప్రసాద్,గ్రామ రైతులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుపై ఆసక్తి చూపిస్తున్న రైతులు

**ఉద్యాన శాఖ సహకారంతో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ**

**ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నార్త్ మేనేజర్ రవీందర్**



**మునుగోడు, జూన్ 20,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం కేంద్రంలో కిష్టాపురం గ్రామంలో బైరెడ్డి భూపాల్ రెడ్డి వ్యవసాయక్షేత్రంలో నూతన పామాయిల్ ప్లాంటేషన్ నాటుట జరిగింది. ఈ సందర్భంగా పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్లగొండ జిల్లా నార్త్ మేనేజర్ నర్రా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పామాయిల్ గురించి సాంకేతిక సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిష్టాపురం గ్రామం రైతులు మరియు నల్లగొండ జిల్లా నార్త్ మేనేజర్ రవీందర్ రెడ్డి మండలం ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవం

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం పురం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా పెద్దిరాజు పెద్దమ్మ తల్లి దేవాలయం కల్యాణోత్సవాలను నిర్వహించారు. శనివారం సంగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న బోనాలను సంఘం వద్దకు చేరుకొని అక్కడ నుంచి



కాలనీలో ఊరేగింపుగా తిరుగుతూ దేవాలయానికి చేరుకున్నారు. దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ లు బంధుమిత్రులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో ప్రభుత్వ భవనాలు - ఉత్తమ్

## రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన

## రూ.10 కోట్ల రోడ్డుకు ప్రారంభోత్సవం

## అభివృద్ధిలో చింతలపాలెంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా - ఉత్తమ్

చింతలపాలెం, జూన్ 20 (ప్రజాజ్యోతి): చింతలపాలెం మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బుగ్గ మాధవరం వద్ద రూ.394 కోట్లతో నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం పనులను శనివారం పరిశీలించిన మంత్రి, అనంతరం చింతలపాలెం మండల కేంద్రంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించిన మేళ్లచెరువు చింతిర్యాల బీటీ డబుల్ రోడ్డును ప్రారంభించారు. ముందుగా రాజీవ్ గాంధీ ఎత్తిపోతల అండర్‌గ్రౌండ్ పంప్‌హౌస్ పనులను పరిశీలించిన మంత్రి మాట్లాడుతూ కృష్ణా నదిపై నిర్మిస్తున్న రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకం ద్వారా నాలుగు మండలాల్లోని 14,100 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 35 ఎకరాల భూమిని సేకరించి రైతులకు రూ.17.50 కోట్ల పరిహారం చెల్లించినట్లు చెప్పారు. పనులను నాణ్యతతో, ఎలాంటి లోపాలు లేకుండా త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం డబుల్ రోడ్డును ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన చింతలపాలెం మండలంలో గతంలో రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల కొరత ఉండేదని, ప్రస్తుతం పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి మూడు నెలల్లో వాటిని ప్రారంభించనున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్లు మంజూరు చేయడంతో పాటు ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీటి సౌకర్యాన్ని మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్



పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ, ఇరిగేషన్ ఎస్ఈ నాగభూషణం, ఆర్డీవో శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ఎస్ఈ సీతారామయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, వేములూరి రంగాచారి, మోర్తాల సీతారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే రాష్ట్రం సుసంపన్నం -- మంత్రి దనసరి అనసూయ

**ఆలేరు, జూన్ 20 (ప్రజాజ్యోతి న్యూస్):**

మహిళలు ఆర్థికంగా సంపన్నులైతే రాష్ట్రం సుసంపన్నంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. శనివారం ఆలేరు మండల కేంద్రంలో నూతన దుర్గాభాయ్ మహిళా శిశు వికాస కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు మహిళలకు పెట్రోల్ బంకులు, గోదాములు, సోలార్ ప్లాంట్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, లోన్ భీమా వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారని, వారిలో లక్షలాది మందికి అక్షరాస్యత, నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు రూ.1250 కోట్ల వడ్డీలేని రుణాలు అందించినట్లు వెల్లడించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు.రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి మాట్లాడుతూ మహిళలకు ఈ కేంద్రం ద్వారా వివిధ నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో 194 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.4.21 కోట్ల శ్రీనిధి బ్యాంకు లింకేజీ చెక్కులు, 621 సంఘాలకు రూ.58.58 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, జిల్లా



గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, శిశు సంక్షేమ అధికారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పైళ్ల నర్సిరెడ్డికి సన్మానం



**మోత్కూర్, జూన్ 20 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నియమితులైన పైళ్ల నర్సిరెడ్డిని శనివారం పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ ఎండి.షామీరుద్దీన్, మోత్కూర్ మున్సిపల్ కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న , యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఆవిశెట్టి కిరణ్ కుమార్, నాయకులు ఎం.డి. షాకీరుద్దీన్, నరేష్ తదితరులు పైళ్ల నర్సిరెడ్డి ని అభినందిస్తూ నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకం ఉంచి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నియమించిన నాయకత్వానికి, మండలంలోని సర్పంచులందరికీ పైళ్ల నర్సిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచుల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి



**మోత్కూర్, జూన్ 20 (ప్రజా జ్యోతి):**

స్వర్ణకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి ప్రభుత్వాన్ని కోరారు. స్వర్ణకారుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం మోత్కూరులో స్థానిక తహసీల్దార్ జ్యోతి కి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ స్వర్ణకార సంఘానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, జీవో 272ను సవరణ చేసి పటిష్టంగా అమలు చేయాలని కోరారు. దొంగ బంగారం కేసుల పేరుతో స్వర్ణకారులపై నమోదవుతున్న కేసులు, అరెస్టుల నుంచి రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం స్వర్ణకారుల జీవన పరిస్థితులు ఆందోళనకరంగా మారాయని, పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఉపాధి అవకాశాల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తున్న స్వర్ణకారులకు ప్రభుత్వ పరంగా ప్రత్యేక ప్రోత్సాహం, భరోసా అవసరమని అన్నారు. గత ప్రభుత్వాలు స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పలుమార్లు హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలు కాలేదని విమర్శించారు.

# మనిషి దైవనందన జీవితంలో యోగ తప్పనిసరి..

## క్రమం తప్పకుండా యోగా చేస్తే రోగాలు మటుమాయం..

## యోగ ఆసనాలతో తగ్గుతున్న దీర్ఘకాలిక బీపీ, షుగర్.. థైరాడ్,.. వంటి వ్యాధులు.

## నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం..

**నల్గొండ జూన్ 20,(ప్రజా జ్యోతి ):**

అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా. యోగ పై ప్రత్యేక కథనం. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడం, ప్రజలను ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు నడిపించడం దీని ముఖ్య ఉద్దేశం. నేటి ఆధునిక జీవితంలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి, మానసిక స్పష్టతను పెంపొందించడానికి యోగా ఎంతో



దోహదపడుతుందని యోగా గురువులు పేర్కొంటున్నారు . యోగా ఆసనాలు, ప్రాణాయామం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఇది కండరాల బలాన్ని, శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుంది. మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధుల నియంత్రణకు యోగా ఒక చక్కటి సాధనం మని చెబుతున్నారు. ఒకే భూమి, ఒకే ఆరోగ్యం, సమగ్ర శ్రేయస్సును సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలను ఏకం చేయడం దీని ప్రధాన లక్ష్యం యోగ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశంఅనిఅభిప్రాయపడుతున్నారు. యోగాను వయసుతో సంబంధం లేకుండా యోగ ఆసనాలు వేస్తూ ఆరోగ్యంగా జీవిస్తున్నారు. ప్రతి రోజు యోగ చేయడంతో వయస్సు పైబడిన తర్వాత కూడా చురుగ్గా, ఆరోగ్యంగా స్వతంత్రంగా జీవించడానికి యోగా ఏ విధంగా ఉపయోగపడుతుందనే దానిపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారని పేర్కొంటున్నారు.ఉత్తరార్థగోళంలో జూన్ 21వ తేదీని వేసవి కాలస్థితి' అంటారు. ఇది సంవత్సరంలోనే అత్యంత సుదీర్ఘమైన పగటి సమయం ఉన్న రోజు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదన మేరకు ఐక్యరాజ్యసమితి 2014 డిసెంబరులో ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని యోగ గురువులు చెబుతున్నారు.శారీరక శ్రమ లేని వారికి ఈ యోగాసనాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని యోగా చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి అనారోగ్య సమస్య లను అధిగమించడానికి ఆస్కారం ఏర్పడుతుందని యోగా సాధకులు పేర్కొంటున్నారు. కూర్చుని పనిచేసేవారికి వచ్చే నడుము నొప్పి, స్పాండిలైటిస్, మెడనొప్పులు వంటివి కూడా యోగాతో దూరమవుతాయని. యోగా రెగ్యులర్‌గా చేయడం వల్ల శరీరం తేలిగ్గ ఉంటూ ఎముకల్లో బలం పెరుగుతు మనసు హాయిగా ఉంటుంది. కాబట్టి యోగా చేయడం ద్వారా జీవితం ఆనందమయం అవుతుందని యోగ గురువులు పేర్కొంటున్నారు.

గత 24 సంవత్సరాలుగా ప్రజలకు యోగ నేర్పిస్తున్న.. యోగా గురువు ఊట్కూరి నాగేశ్వరరావు

గత 24 సంవత్సరముల నుంచి యోగ సాధనలో ఉంటూ ప్రతిరోజు ఉదయము సాయంత్రము నాలుగు బ్యాచ్లు ఆన్లైన్,ఆఫ్లైన్ విదేశీయులకు సైతం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని సీనియర్ గురూజీ ఊటుకూరి నాగేశ్వరరావు తెలిపారు. నల్గొండ పట్టణంలోని రవీంద్ర నగర్ కాలనీ లో పని విహార్ సెంటర్ నందు బోనం మంగారెడ్డి నాగిరెడ్డి దంపతులు వారి సహకారంతో గత రెండు సంవత్సరముల నుండి ఉచితంగా మహిళలకు శిక్షణ





తరగతులు తిరుగుతున్నాయి ఈ శిక్షణలో భాగంగా సూర్య నమస్కారాలు చంద్ర నమస్కారాలు శివ నమస్కారాలు హార్డ్ ఆసనాస్ మరియు ధ్యానం నేర్పించడం జరుగుతుంది. ఇందులో ఐదు సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు ఉన్న విద్యార్థులు పెద్దవాళ్లు హాజరవుతున్నారని వారిలో శారీరకంగా మానసికంగా ఆధ్యాత్మికంగా ఎక్కువ మార్పు వచ్చిందని పేర్కొన్నారు. వారిలో దీర్ఘకాలిక రుగ్మతులైన బిపి థైరాయిడ్ షుగర్ బొల్లి స్కిన్ సంబంధించిన రుగ్మతలు బరువు తగ్గడం జరిగిందని తెలిపారు .

**యోగా శిక్షణ తరగతులకు హాజరు కావడంతో నా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడింది.. మౌనిక పసునూరు.**

నేను గత మూడు సంవత్సరములుగా సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాను. రాత్రిపూట ఎక్కువగా విధులకు హాజరవుతున్నానని నాకు సరిగా నిద్ర ఉండేది కాదు హెడేక్ గా ఉండేది మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉన్నది. యోగ శిక్షణ తరగతులు హాజరు కావడం వల్ల నాకు ఆరోగ్యం బాగా ఉంటుంది మౌనిక పసనూరి, తెలిపారు.మానసిక స్థితి మెరుగైందని ధ్యానం ప్రాణాయామం చేయడం వల్ల ఆరోగ్యం సహకరిస్తుందన్నారు. యోగతో మానసిక ప్రశాంతత కలుగుతుంది.. గృహిణి దాసిరెడ్డి వినీత. నేను గృహానిగా ఉంటూ ఎన్నో మానసిక పరిస్థితులు ఎదుర్కొన్నారని వాటి అన్నింటిని అధిగమించడానికి నేను గత రెండు సంవత్సరాలుగా యోగ శిక్షణ తీసుకొని ఆరోగ్యంగా జీవిస్తున్నానని నల్లగొండ పట్టణానికి చెందిన దాసిరెడ్డి వినీత తెలిపారు. యోగ గురువు వద్ద మెలుకువలు నేర్చుకుని ఇప్పుడు నేను గురువుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నానని తెలిపారు.





# గ్రామ సేవలకు గౌరవం.. మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్‌కు గౌరవ డాక్టరేట్

**ఆత్మకూర్(ఎం), జూన్ 20 (ప్రజా జ్యోతి):**

ఆత్మకూర్(ఎం) మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ (2019–2024) గనగాని ఫౌండేషన్ చైర్మన్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ గ్రామాభివృద్ధికి, ప్రజా సేవలకు చేసిన కృషిని గుర్తిస్తూ అంతర్జాతీయ జర్మనీ పీస్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది.

తమిళనాడు రాష్ట్రంలోని ఊటీ పట్టణంలో గల జెమ్ పార్క్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రతినిధులు ప్రొఫెసర్, డాక్టర్ ఎన్. చల్లాద్రి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ. ప్రమోద్ రాజేందర్, చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యు.ఎన్ డాక్టర్ డి. లక్ష్మీకాంతం, డైరెక్టర్ గొల్లపూడి వెంకటరత్నం చేతుల మీదుగా గనగాని మాధవి మల్లేశం గౌడ్‌కు డాక్టరేట్ పట్టా అందజేశారు.

ఈ సందర్భంగా గనగాని మాధవి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యుల సహకారంతోనే ప్రజాసేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేయడం తనకు ఎప్పుడూ ఆనందమేనని పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో తన సేవలను గుర్తించడం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, నాయకులు ఆమెను అభినందించారు.






# పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల కర పత్రాల ఆవిష్కరణ



**మోత్కూర్, జూన్ 20 (ప్రజా జ్యోతి)**

మోత్కూర్ లోని వెంకటేశ్వర కాలనీలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఎగమాటి రామ్ రెడ్డి – అరుణ దంపతులు స్వచ్ఛందంగా నిర్మించిన పద్మావతి, గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నాలుగవ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 30 నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకు జరుపుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముప్ప వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల ప్రచార పత్రికలను స్థానిక పుర అధ్యక్షురాలు గడ్డం స్వప్న సోమ నరసయ్య, జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ జి. లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పైళ్ళ నర్సిరెడ్డి ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైళ్ల పుష్పలత , కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య , ఘనగాని శైలజ, కారుపోతుల వెంకన్న, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు ఏలే ఉప్పలయ్య , కోశాధికారి ఆమనగంటి వెంకటరెడ్డి , సహాయ కార్యదర్శి ముప్ప తిరుమలరెడ్డి, కార్యవర్గ సభ్యులు మొగుళ్ళపల్లి సోమయ్య , గుండా బాలాజీ, పులిపాటి సత్యవతి, పుర కో ఆప్షన్ మాజీ సభ్యుడు జి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):**

భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి రెండు నియోజకవర్గాల్లో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్న తమ అభిమాన నాయకుడు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింతకాలం వారు సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి,కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కోటిరెడ్డి, పాశం శ్రీను, తోనాం కృష్ణ, యలమందల నరసయ్య, సుందరి వెంకటేశ్వర్లు, గోపి, బాజన్, కాంపాటి శ్రీను, పిడతల శ్రీను, ఉప్పగండ్ల శ్రీను, చింత బాబు, సైది బాబు, అలీ భాయ్, యేసయ్య, బసవయ్య, పులి వెంకటేశ్వర్లు, రమేష్, శైలజ, నాగేశ్వరరావు, పుల్లయ్య, దావల్, సంజీవ్, ముస్తఫా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**కేసుల సత్వర పరిష్కారానికి లోకాదాలత్ చక్కని మార్గం**

**మెగా లోక్ అదాలత్ లో 48 క్రిమినల్ 8 సివిల్ బ్యాంకు కేసులు 24 పరిష్కారం**

**సీనియర్ సివిల్ జడ్జి కే.సురేష్**

**కోదాడ టౌన్, జూన్ 20 (ప్రజా జ్యోతి):**

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే.సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్ట్ లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉమర్ తో కలిసి జాతీయ లోక్ ఆదాలత్ ను ప్రారంభించి మాట్లాడారు. రాజీమార్గమే రాజమార్గమని కక్షలు, పట్టింపులకు పోయి కక్షిదారులు నష్టపోవద్దని సూచించారు. సత్వర న్యాయానికి లోక్ అదాలత్ లు సహకరిస్తాయని కక్షిదారులు ఇట్టి అవకాశాన్నిసద్వినియోగం చేసుకొని విలువైన కాలాన్ని ఆర్థిక నష్టాన్ని కాపాడుకొని ప్రశాంత జీవనాన్ని గడపాలని ఆకాంక్షించారు. కోదాడ కోర్టులో క్రిమినల్ కేసులు 48,సివిల్ 8, బ్యాంక్ కేసులు 24 పరిష్కరించారు. బ్యాంకు కేసుల రికవరీ రూపంలో 10 లక్షలు వసూలు చేశారు. అడ్మిషన్ కేసులు 86 పిట్టి కేసులు 976 పరిష్కరించి 4 లక్షల 77 వేల రూపాయలు ఫైన్ రూపంలో వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కార్యదర్శి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ జానీ పాషా, ట్రెజరర్ వెంకటేశ్వర్లు సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వరరావు, చింతకుంట్ల రామిరెడ్డి తమ్మినేని హనుమంతరావు, గోవర్ధన్, రవికుమార్, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**–భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్**

**–ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్నబిజెపి నాయకులు**

**హుజూర్ నగర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)**

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ హుజూర్ నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పిల్లలకు కావాల్సిన పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్ మరియు యూనిఫామ్ లు అన్నీ కూడా వాళ్ల దగ్గరే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆయన వాపోయారు. వెంటనే పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూళ్లను తనిఖీ చేసి నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నటువంటి అన్ని పాఠశాలల మీద చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా వార్తలు సేకరించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్న జర్నలిస్టుల పిల్లలందరికీ ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించే విధంగా ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో అధికారులు హలీమ్, థామసమ్మ పట్టణ కార్యదర్శి చుక్క హరీష్, సతి బలవంత్ సింగ్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మానస విద్యామందిర్‌లో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం




**ఆత్మకూర్(ఎం), జూన్ 20 (ప్రజా జ్యోతి):**

నిత్య జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని మానస విద్యామందిర్ పాఠశాల ఛైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి అన్నారు. ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని మానస విద్యామందిర్ (బి.ఎం.ఆర్.ఎస్) పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు వివిధ రకాల యోగాసనాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం ఛైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే యోగా సాధన అలవాటు చేసుకుంటే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ శ్రీలత, నవనీత, హనీఫ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

**హాలియా,జూన్20(ప్రజా జ్యోతి)**

హాలియా డివిజన్ పరిధిలోని రైతుల కోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన యూరియా బుకింగ్ యాప్ ను శనివారం కొత్తపల్లి రైతు వేదికలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా అనుముల పెద్దవూర గుర్రంపూడు తిరుమలగిరి ( సాగర్) త్రిపురారం నిడమనూరు మండలాల రైతులకు డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా రైతులకు ఎరువులను విక్రయించేందుకు యాప్ ను తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రైతులు తమ భూమి వివరాలు యాప్ లో నమోదు చేసుకోవడం ద్వారా ఎకరానికి రెండు బస్తాల యూరియాను ఆన్ లైన్ లోనే బుక్ చేసుకోవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,హాలియా వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.సరిత, అనుముల పెద్దవూర ఏవో లు ఎం.వెంకన్న,సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.



# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు

**దేవరకొండ,పి ఏ పల్లి మండలం, జున్ 21(ప్రజా జ్యోతి):**

అవును పి ఏ పల్లి మండలం తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు తమ గ్రామంలోని పర్యావరణ పరిరక్షణకు, భావితరాల భవిష్యత్తుకు మొక్కలు నాటడం ఎంతో అవసరం. “పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు” అనే నినాదంతో తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు తమ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం ఎంతో అభినందనీయం.గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించడానికి, స్వచ్ఛమైన గాలిని అందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం లేదా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు గ్రామాలను ఆదర్శంగా నిలుపుతాయి.చెట్లను సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుంది. తిరుమలగిరి గ్రామ ప్రజలు కూడా ఈ మొక్కల పెంపకంలో భాగస్వామ్యం కావడం ద్వారా గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది. అని ఆమె



తెలిపారు.గ్రామ సౌందర్యం వీధుల ఇరువైపులా పచ్చని చెట్లు ఉండటం వల్ల గ్రామానికి ఆహ్లాదకరమైన వాతావరణం వస్తుంది. ప్రజల భాగస్వామ్యం:సర్పంచ్ బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు నాటిన మొక్కలను కేవలం నాటడమే కాకుండా, గ్రామస్తులందరూ బాధ్యతగా వాటికి ప్రతిరోజూ నీరు పోస్తూ సంరక్షించినప్పుడే ఆ గ్రామం నిజమైన ప్రగతి పథంలో ముందుకు సాగుతుంది.ఆమే తేలిపారు.

# పాఠశాల స్థాయి నుంచే యోగ విద్య అమలు చేయాలి

## హైకోర్టును ఆశ్రయించిన అడ్వకేట్ మరికంటి వెంకట్

**గరిడేపల్లి,జూన్ 20,(ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు యోగ విద్యను నిర్బంధ పాఠ్యాంశంగా అమలు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం (పిల్) దాఖలైంది.తెలంగాణ యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు,లాఫ్టర్ యోగా సొసైటీ వ్యవస్థాపకుడు అడ్వకేట్ మరికంటి వెంకట్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. యోగ సంస్కృతి విస్తరణ కోసం గత 15 ఏళ్లుగా ఉచిత శిక్షణలు,వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న తన అనుభవాలను పిటిషన్‌లో ప్రస్తావించా రు.గరిడేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పిటిషనర్ మరికంటి వెంకట్ మాట్లాడుతూ,వ్యక్తులే సమాజానికి బలమైన పునాదులని అన్నారు.శారీరకంగా,మానసికంగా, సామాజికంగా వ్యక్తులు దృఢంగా ఉన్నప్పుడే కుటుంబ వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు సమాజం కూడా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని



పేర్కొన్నారు.అభివృద్ధి అంటే కేవలం ఆస్తులు,వ్యాపారాల విస్తరణ మాత్రమే కాదని,పౌరుల అంతర్గత ఆనందం,మానసిక ప్రశాంతత కూడా దేశాభివృద్ధిలో కీలక భాగమని మరికంటి వెంకట్ అన్నారు.విద్యార్థి దశ నుంచే మనస్సును స్థిరంగా ఉంచి, జీవితంలో సంతృప్తిని పెంపొందించేందు కు యోగ విద్య ఎంతో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు.బాల్య నేరాలు, మత్తు పదార్థాల వినియోగం,మహిళల పై వేధింపులు వంటి సామాజిక సమస్య లను అరికట్టేందుకు చిన్ననాటి నుంచే యోగ విద్య ద్వారా నైతిక విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు.యోగ విద్య విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దు తుందని పేర్కొన్నారు.యోగం కేవలం వ్యాయామం మాత్రమే కాదని,ప్రపంచం గుర్తించిన భారతీయ జీవన విధానమని వివరించారు.యోగం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆరోగ్య ప్రదాయినిగా నిలిచిందని,అందుకే గత 12 ఏళ్లుగా జూన్ 21ను ప్రపంచ యోగా దినోత్సవం గా జరుపుకుంటున్నారని మరికంటి వెంకట్ అన్నారు.రాబోయే తరాల శారీరక,మానసిక వికాసం కోసం యోగాన్ని విద్యావ్యవస్థలో అంతర్భాగం గా చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.

# ఉస్మానియాలో జానారెడ్డి జన్మదిన వేడుకలు

**హాలియా,జూన్20(ప్రజా జ్యోతి)**

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలు ఉస్మానియా యూనివర్సిటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పేర్ల బాలు మామిడాల రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి రాజకీయ చతురతతో ఎంతోమంది నాయకులను కార్యకర్తలను తీర్చిదిద్ది రాజకీయ ప్రజా ప్రతినిధులుగా అవకాశాలు కల్పిస్తూ నేటితరం రాజకీయాలకు ఆదర్శప్రాయంగా జానారెడ్డి కొనసాగుతున్నారని కొనియాడారు.ఇటువంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్,సిద్దు,శివా నాయక్,నాగరాజు,రవి, శివశంకర్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అది ప్రమాదం కాదు ... అడ్డుగా ఉన్నారని ప్లాన్ ప్రకారం అంతమొందించాడు...?

## కలాల్ వాడ సిలిండర్ పేలి ముగ్గురు సజీవ దహనమైన కేసులో ఊహించని ట్విస్ట్..!

## పోలీసుల అదుపులో నిందితుడు...?

## వివరాలు వెల్లడించని పోలీసులు

**మిర్యాలగూడ, జూన్ 20,( ప్రజాజ్యోతి ):**

జిల్లావ్యాప్తంగా సంచలనం రేపిన మిర్యాలగూడ కలాల్ వాడ లో ముగ్గురు సజీవ దహనమైన సంఘటనలో ఊహించని ట్విస్ట్ బయటపడింది... ఇప్పటివరకు అందరూ ప్రమాదంగా భావించిన ఆ దుర్ఘటన... తమ సహజీవనానికి అడ్డుగా ఉన్నారని ముగ్గురుని సజీవ దహనం చేసిన ఓ కిరాతకుడి పన్నాగంగా చెప్పుకుంటున్నారు... అన్ని కోణాలు దర్యాప్తు చేస్తున్న పోలీసులు... చాకచక్యంగా సదరు నిందితుడిని అదుపులోకి తీసుకొని... రహస్యంగా విచారణచేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.



నల్గొండ జిల్లా మిర్యాలగూడపట్టణంలోని కలాల్‌వాడలో ఈనెల 5న జరిగిన ఘోర సిలిండర్ పేలుడు ఘటనలో ఊహించని మలుపు చోటుచేసుకుంది.తొలుత విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశాత్తు సిలిండర్ పేలిందని భావించిన ఈ కేసులో, పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా షాకింగ్ నిజాలు వెలుగులోకి వస్తున్నాయని సమాచారం . ఇది ప్రమాదం కాదు, పక్కా ప్లాన్‌తో చేసిన ఘాతుకమేనని పోలీసులు అనుమానిస్తు న్నారు.ఈనెల 5వ, తేదీ అర్ధరాత్రి కలాల్‌వాడలోని ఒక ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వనం చంద్రకళ (అమ్మమ్మ), (కూతురు ధనమ్మ పిల్లలు )ఆమె మనవడు లక్ష్మణ్ (16), మనవరాలు ప్రణతి (14) లు సజీవ దహనమైన సంగతి విధితమే .ఈ ముగ్గురి అకాల మరణంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. చంద్రకళ కుమార్తె ధనమ్మ భర్త చనిపోవడంతో తన ఇద్దరు పిల్లలతో కొన్ని సంవత్సరాలుగా తల్లి చంద్రకళ వద్దే ఉంటూ పిల్లలనుచదివించుకుంటుంది. ఇటీవల చంద్రకళ భర్త కూడా చనిపోవడంతో మగదిక్కు లేని వారు కూలి నాలి చేసుకుంటూ కుటుంబ భారాన్ని భుజాన వేసుకొని జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒంటరైన ధనమ్మకు ఇంస్టాగ్రామ్ లో శ్రీకాకుళానికి చెందిన శ్రీకాళహస్తి శిరీష్ కుమార్ పరిచయం అయ్యాడు. పరిచయం కాస్త ప్రణయంగా మారి కొంతకాలం సహజీవనం చేశారని తెలిసింది. కానీ కొద్ది కాలానికే అతని వ్యవహార శైలి నచ్చకపోవటంతో ధనమ్మ, కుటుంబం అతన్ని దూరం పెట్టింది. ఫోన్ నెంబర్ కూడా అందుబాటులో లేకుండా చేసింది. ఇక్కడే ఉంటే అతని వేధింపులు తప్పవని గ్రహించిన ధనమ్మ ఇంటి పని చేసేందుకు పూణే వెళ్ళింది. సంఘటనకు కొద్ది రోజుల ముందు చంద్రకళ ఇంటికి వచ్చిన సదరు శిరీష్ ఇకపై తన చెడు వ్యసనాలు వదిలేస్తానని, మంచిగా చూసుకుంటానని మభ్య పెట్టేందుకు ప్రయత్నించినప్పటికీ చంద్రకళ, ధనమ్మ పిల్లలు ఒప్పుకోలేదని సమాచారం. కనీసం ధనమ్మ ఫోన్ నెంబర్ అయినా ఇవ్వాలంటూ అడిగినా వారు ఇవ్వకుండా నిరాకరించినట్లు తెలిసింది. దీంతో వారిపై కోపం పెంచుకున్న సదరు శిరీష్ వారిని అడ్డు తొలగించుకుంటే ఏ దిక్కులేని ధనమ్మ తన దగ్గరకు వస్తుందని భావించి, ఈనెల 5వ తారీఖు అర్ధరాత్రి వారిపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు సమాచారం. ఈ క్రమంలో సదరు నిందితునికి కూడా స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. ఒక్కసారిగా




మంటలు అంటుకోవటంతో పాటు గ్యాస్ సిలిండర్ కూడా పేలడంతో ముగ్గురు సజీవ దహనం అయినట్లు సమాచారం. మృతుల కుటుంబ నేపథ్యం,ఘటనా స్థలంలో లభించిన ఆధారాలను, సిసి ఫుటేజ్ ను పరిశీలించిన పోలీసులకు ఈ ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమయినట్లు తెలిసింది. దీంతో ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు నిందితుడు శిరీష్ కుమార్ పై నిఘా పెట్టి, విచారణను వేగవంతం చేసినట్లు విశ్వసనీయ సమాచారం.?కుటుంబ కలహాలు లేదా ఆర్థిక గొడవలే ఈ ఘాతుకానికి కారణమై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.శిరీష్ కుమారే అర్ధరాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లోకి చొరబడి,గ్యాస్???????? లీక్ చేసి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు బలమైన ఆధారాలు లభించినట్లు తెలుస్తోంది.అనుమానితుడైన శిరీష్ కుమార్‌ను మిర్యాలగూడ పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారని,రహస్య ప్రాంతంలో అతడిని విచారిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ కేసు పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడించనున్నారని తెలిసింది . ఇప్పటివరకు ప్రమాదంగా భావించిన ఈ దుర్ఘటన ఓ కిరాతకుడి దుర్మార్గమైన పన్నాగం అని తేలడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# కోమటిరెడ్డి రామలక్ష్మారెడ్డి మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి



నార్కట్ పల్లి, జూన్ 20 ( ప్రజా జ్యోతి)::మండలంలోని బ్రాహ్మణవెల్లెంల కొత్తగూడెం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి నర్సిరెడ్డి తాత, సబ్ రిజిస్ట్రార్ కోమటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తండ్రి అయిన కోమటిరెడ్డి రామలక్ష్మారెడ్డి మరణించడంతో శనివారం ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీటీసీ కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, కోమటిరెడ్డి నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అలాగే కాంగ్రెస్ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, సోమనబోయిన యాదయ్య, గుత్తా నరేందర్ రెడ్డి, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి (గడ్డం), బొడిగె స్వామి, వార్డు సభ్యులు సోమనబోయిన మధు, గూడూరు కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమనబోయిన లక్ష్మణ్, చాడ రాజు రెడ్డి, విశ్వనాధుల గణేష్, కొండ అనిల్ తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు.

# ఎస్ఆర్ఎం సంకల్ప్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కోదాడ టౌన్,జూన్ 20 (ప్రజా జ్యోతి):**

?కోదాడ పట్టణంలోని ఎస్ఆర్ఎం సంకల్ప్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగాసనాలు, క్రమశిక్షణ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ?కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు,విద్యార్థులకు యోగా యొక్క ప్రాముఖ్యతను పాఠశాల చైర్ పర్సన్ కేశినేని శ్రీదేవి వివరించారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, మంచి ఆరోగ్యానికి యోగా ఒక ఉత్తమ మార్గమని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే భావనను చిన్నప్పటి నుంచే పిల్లల్లో పెంపొందించడం మన అందరి బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.




ప్రతి విద్యార్థి చదువుతో పాటు ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించి, ఆరోగ్యవంతమైన జీవన శైలిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మెరుగైన వసతులు కల్పించాలి -- బీఆర్ఎస్వీ డిమాండ్

**గరిడేపల్లి,జూన్ 20,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచి నాణ్యమైన విద్య అందుబాటులోకి తేవాలని,అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులపై తక్షణ నియంత్రణ తీసుకోవాలని బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం డిమాండ్ చేసింది.శనివారం మండల విద్యాధికారి ఛత్రు నాయక్ కు బీఆర్ఎస్వీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు పెంచుతూ పేద,మధ్యతరగతి తల్లిదండ్రులపై భారం మోపుతున్నాయని విమర్శించారు. ఫీజుల నియంత్రణలో విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు,తాగునీరు, మరుగుదొడ్లు,డిజిటల్ సదుపాయాలు,ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.స్పందన లేకపోతే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పల్లెపంగు నాగరాజు, రామ్ సైదులు,తకెళ్ళ నాగార్జున, పెండెం వీరస్వామి,యడవల్లి సున్ని రెడ్డి,మన్నెం దినేష్ రెడ్డి, పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 16వ వార్డులో ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



**కోదాడ టౌన్, జూన్ 20 ( ప్రజా జ్యోతి):**

భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను 16వ వార్డులో ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ ఏజాజ్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలందరూ కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కోదాడ, హుజూర్నగర్ రెండు నియోజకవర్గాలను వేల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పదంలో నడిపిస్తున్న తమ అభిమాన నాయకుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించి ప్రజలకు మరింత కాలం వారు సేవలు అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నాని, జహీర్ ఖాన్, కాజా భాయ్, రహీం, దాదావాలి, చోటు, బబ్లు, ఈశాక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

**– మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి**

**హాలియా,జూన్20(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం అనుముల గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా మంజూరైన ప్రీ - ప్రైమరీ(యూకేజీ) తరగతులను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా సామూహిక అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ,యూకేజీ తరగతులను ప్రవేశపెట్టడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లోసుశిక్షితులైన, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులచే మెరుగైన విద్య అందుతుందని స్పష్టం చేశారు. అనుముల గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ఇప్పటికే అనేక అత్యాధునిక సౌకర్యాలను కల్పించిందని గుర్తు చేశారు. పాఠశాలకు అవసరమైన మరిన్ని మౌలిక వసతుల కల్పనకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని తల్లిదండ్రులందరూ ప్రైవేట్ పాఠశాల వైపు వెళ్లకుండా ప్రభుత్వ బడుల్లో ఉన్నత వసతులను ఉచిత నాణ్యమైన విద్యను గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రామచంద్రయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుండా



కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు గుండా సుబ్బారావు,కౌన్సిలర్లు ఎడవెల్లి మేరీ రంజిత్,పిల్లి చంద్రకళ ఆంజనేయులు,దేపావత్ ప్రసాద్ బాబు,చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్,చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,ఏసు రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,కుకడాల ఆంజనేయులు,నామిని సుధాకర్,పోలే మధుసూదన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటేశ్వరుని చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఆలేరు జూన్ 20 ప్రజా జ్యోతి**

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటేశ్వరులు చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని అందుకు ప్రతి మహిళ సొంతగా సంపాదించాలని చూస్తున్నారని పంచాయతి రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క ), భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్. బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దుర్గాబాయి మహిళా శిశు శిక్షణ కేంద్రం ప్రారంభం లో వారు పాల్గొని మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలు ఐదు లక్షలు మంజూరు చేసామన్నారు. రాష్ట్రంలో మహిళలకు 61 వేల కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గం లో 1250 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 10 లక్షల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాదులో ప్రకటించారన్నారు. రేవంత్ సర్కార్ ఫ్రీ బస్సు కాకుండా బస్సులకే ఓనర్ చేసిన ఘనత వారికే ఉందన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు ఎలా నేర్పించామో హైదరాబాదులో కారు డ్రైవింగు బస్సు డ్రైవింగ్ కూడా నేర్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అంగన్వాడి టీచర్ల బాధలు బిఓఏ ల బాధలు విని తొందరలోనే పరిష్కరిస్తామన్నారు. ఇందిరమ్మ సర్కారులో మహిళలకు లాభం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ అంటే ఉక్కు మనిషి అని గుర్తు చేశారు. పాకిస్తాన్ ను ఓడించడంలో గాని దేశాన్ని నిలబెట్టడంలో గాని ఇందిరమ్మ ప్రధానమంత్రిగా పనిచేసే పేదలకు అనేక సంక్షేమ పథకాలు ఇచ్చిందన్నారు. ఇందిరమ్మ ఎలా ఒంటరిగా పోరాటం చేసిందో ప్రతి మహిళ కూడా అదే విధంగా







వారిని ఆదర్శంగా తీసుకొని ఉపాధి పొందాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 365 సమైక్య మహిళ బిల్డింగులు మంజూరు చేశామన్నారు. ఇప్పట్ల ఐకెపి సెంటర్లు పాడి కొనుగోలు కేంద్రాలు గతంలో తక్కువగా ఉండేది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు అత్యధికంగా ఇవ్వడం జరిగిందన్నారు. యాసింగు పంటకు 171 కోట్లు మహిళల దగ్గరికి వచ్చిన అన్నారు. అంగన్వాడి టీచర్లకు కూడా గతంలో లేని యూనిఫాంసు ఇస్తున్నామన్నారు. పిల్లలకు కూడా యూనిఫార్మ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల టీచర్లు కూడా హాలిడేస్ లు మంజూరు చేసామన్నారు. అంగన్వాడీలను రిటైర్మెంట్లు కూడా చేయడం జరుగుతుందన్నారు. 61 సంవత్సరాలకు రిటైర్మెంట్ చేస్తున్నామన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ముగ్గురు అంగన్వాడి టీచర్లు రిటైర్మెంట్ అవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మహిళా సంఘాలలో దాదాపు 67 లక్షల మంది మహిళలు ఉన్నారు. అందులో 12 లక్షల మందికి చదువు రాదు అన్నారు. ఆరు లక్షల మందికి చదువు చెప్పించి అమ్మకు అక్షరమాల అని పరీక్ష పెడితే యాదాద్రి భువనగిరి జిల్లా 90% మంది పరీక్ష పాసయ్యారు అన్నారు. ఇంకా ఆరు లక్షల మందికి చదువు నేర్పిస్తామన్నారు. అందరూ చదువుకోవాలన్నారు. తొందరలోనే ఆరు లక్షల మందికి పదో తరగతి పరీక్ష రాపిస్తామన్నారు. మహిళలు కోటీశ్వరులుగా కావడం సీఎం రేవంత్ రెడ్డి కళ అని గుర్తు చేశారు. మహిళలు సంపన్న పరులు అయితే రాష్ట్రమంతా సుసంపన్నపరులుగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , డిఆర్డిఓ నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు, సిడిపిఓ స్వరాజ్యం, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు అశోక్, కౌన్సిలర్లు మరియమ్మ మార్క్, సరిత శ్రీకాంత్, ఆంజనేయులు, పలు శాఖల అధికారులు అంగన్వాడి టీచర్లు వివో ఏలు తదితరులు పాల్గొన్నారు



# యోగాసనాలతో పోచంపల్లి పరవశం..





## యోగాసనాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి)**

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో శనివారం యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు యోగాసనాలు, ధ్యాన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇటీవల పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అనంతరం ఇటీవల ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లను యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యోగ శిక్షకురాలు కొయ్యడ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాల్లో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంస్థ అధ్యక్షుడు సీత భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో విజయ, ఎస్సై భాస్కర్ రెడ్డి, యోగ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**నాగార్జునసాగర్ జూన్ 20 ప్రజా జ్యోతి**

తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో శనివారం సాంస్కృతిక కార్యక్రమాలను,నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,తెలంగాణ టూరిజం చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాద్,మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని సోమశిల,కాకతీయ, భద్రాచలం,నాగార్జునసాగర్ లోని విజయ విహార్,బుద్ధ వనంలో పర్యాటకులను ఆహ్లాదపరిచే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు,దీనిలో భాగంగా శనివారం నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్,బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్రల ఆధ్వర్యంలో హుజూర్నగర్ కు చెందిన మహిళా డప్పు కళాకారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.సాగర్ సందర్శనకు వచ్చే పర్యాటకులు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు తమను ఎంతో ఆకట్టుకుంటున్నాయని పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మంగ నరసింహులుకు పరామర్శ

**ఆలేరు జూన్ 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన మంగ నరసింహులు భార్య మంగమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే



బూడిద బిక్షమయ్యగౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ అధ్యక్షులు వెంకటేష్, బీజాని మధు, కౌన్సిలర్ శివ, కృష్ణ ,రాములు, రామకృష్ణ, అంజన్ కుమార్, సత్తయ్య ,ఫయాజ్, గణేష్, శ్రీను అరవింద్ టింకు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మునగాల జూన్ 20 ప్రజా జ్యోతి**

మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ వెంకట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు ఎస్కే గౌస్, ఎండి రషీద్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, గండు అంజయ్య, వాసా శ్రీను, సెట్టిగిరి, పసుపులేటి గోపి, బెజవాడ గోవర్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.



# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**మునగాల జూన్ 20 ప్రజా జ్యోతి**

మునగాల మండల కేంద్రంలోని పార్బాయిల్డ్ రైస్ మిల్లు లో హమాలీ వర్కర్ గా పని చేస్తున్న వేట ఆంజనేయులు మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబానికి హమాలీ యూనియన్ నుండి ఆర్థిక సహాయం అందించడం జరిగింది... ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హమాలీ కార్మికులు, ఆర్థిక పరిస్థితులు, మానసిక వత్తిడీలకు గురై అనారోగ్యం కారణంగా మరణిస్తున్నారని వారికి ప్రభుత్వాల నుండి ఎలాంటి సహకారం అందే పరిస్థితి లేదన్నారు... దేశం లో 20 కోట్ల మంది హమాలీ కార్మికులు ఎగుమతి దిగుమతి చేస్తూ ప్రభుత్వానికి వ్యాపారాలకు కోట్లాది రూపాయలు ఆదాయం తెస్తున్న కానీ వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి భద్రతాపరమైన హక్కులు లేవన్నారు.... ఏండ్ల తరబడి హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటాలు చేస్తున్న పాలకులు పెడచెవిన పెడుతున్నారని నెమ్మాది అవేదన వ్యక్తం చేశారు.. హమాలీ కార్మికులకు వయస్సుతో నిమిత్తం లేకుండాఆసరా పింఛన్లు ఇవ్వాలని, ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వాలని నెమ్మాది డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం,హమాలీ యూనియన్ మండల అధ్యక్షులు అనంతు మైసయ్యగౌడ్ ,మేస్త్రి పుల్లయ్య, కోట వెంకన్న మోర సాలయ్య, సాంబయ్య రవి తదితరులు పాల్గొన్నారు

# రైతులు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 20 (ప్రజాజ్యోతి)**

రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐడి కార్డు) చేయించుకోని రైతులు వెంటనే నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. సంబంధిత రైతులు తమ ఆధార్ కార్డు, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో దగ్గరలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి ఫార్మర్ ఐడి నమోదు పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి శైలజ తెలిపారు. ఫార్మర్ ఐడి నమోదు చేయించుకోని రైతులు భవిష్యత్తులో యూరియా బుకింగ్ చేసుకోలేరని, అలాగే వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా పొందలేరని ఆమె పేర్కొన్నారు. అందువల్ల అర్హులైన రైతులందరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే ఫార్మర్ ఐడి నమోదు చేసుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి శైలజ కోరారు.

# ఘనంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు....

**మోతె జూన్ 20 (ప్రజా జ్యోతి):**

నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ గ్రహానికి పూల మాలవేసి అనంతరం కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.... లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాలేరు జలాలను మోతే, నడిగూడెం, మునగాల, మండలాలకు నీరు అందించే ఘనత మన ప్రియతమ నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాత్రమే దక్కిందన్నారు. అలాగే పేదోడి సొంతింటి కల నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమైతుందని భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకొని ప్రజలకు మరింత కాలం వారి సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, కిసాన్ సేల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఇప్పుడు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, నంద్యాల అరుణమ్మ, దోసపాటి చిరంజీవి, వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తొలి బ్యాచ్‌లోనే విజయాల కేతనం

**వర్సిటీతో పాటు ఆర్మీకి ఎంపికైన విద్యార్థులు**

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి ప్రిన్సిపాల్ మాధవిలత**

**గురుకుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు**

**నాగార్జునసాగర్ జూన్ 20 ప్రజాజ్యోతి**

విద్యార్థుల నిరంతర కృషి,అధ్యాపక బృందం ప్రత్యేక శ్రద్ధ,పోటీ పరీక్షలకు అందిస్తున్న నాణ్యమైన శిక్షణతో మహాత్మా జ్యోతిబా ఫూలే గురుకుల డిగ్రీ కళాశాల మొదటి బ్యాచ్ నుంచే అద్భుతమైన ఫలితాలను సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మాధవిలత హర్షం వ్యక్తం చేశారు.శనివారం నాగార్జునసాగర్ ప్రస్తుత ఎడమనూర్ కళాశాలలో నూతన అడ్మిషన్ల సందర్భంగా ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు కళాశాల స్థాపించిన తొలి ఏడాది నుంచే విద్యార్థులు జాతీయ,రాష్ట్ర స్థాయిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 2025 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులు హైదరాబాద్ సెంట్రల్



యూనివర్సిటీ (ుజఖ)లో,10 మంది విద్యార్థులు ఉస్మానియా యూనివర్సిటీ (ాఖ)లో,
ఒక విద్యార్థి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ లో,ముగ్గురు విద్యార్థులు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సీట్లు సాధించరు,ఇద్దరు విద్యార్థులు ఆర్మీ అగ్నివీర్‌కు ఎంపిక కావడం మాకెంతో గర్వకారణంగా ఉంది.అధ్యాపకుల ప్రత్యేక నిఘా,విద్యార్థుల పట్టుదలే ఈ విజయానికి కారణం అని ఆమె కొనియాడారు.ప్రస్తుతం కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ శరవేగంగా సాగుతోందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్మీడియట్‌లో కనీసం 50% మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని,పిలుపునిచ్చారు,అర్హులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నిడమనూర్ మండల కేంద్రంలో ఉన్న కళాశాలకు నేరుగా వచ్చి అడ్మిషన్ పొందవచ్చని సూచించారు.మరిన్ని వివరాల కోసం ??9182358151,9492540363 ,8179665589,సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

# లోక్ అదాలత్ లో 589 కేసుల పరిష్కారం....

నిడమానూరు,జూన్ 20(ప్రజాజ్యోతి): జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా నిడమానూరు మున్సిపుల్ కోర్టు లో శనివారం 589 కేసులు పరిష్కారమైనట్లు జడ్జి డి.టి. పృధ్వీరాజ్ తెలిపారు.ఈసందర్భంగా లోక్ అదాలత్ లో 589 కేసుల పరిష్కారించారు.వాటిలో 31 రాజీ కేసులు, 98 నేర అంగీకారాలు, 365 డ్రంక్ అండ్ డ్రైవ్, 95 పిటీ కేసులు ఉన్నాయి.అనంతరం జడ్జి డి.టి. పృధ్వీరాజ్ మాట్లాడుతూ సత్వర న్యాయం అందించడంలో లోక్ అదాలత్ ఎంతో



దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిపి కృష్ణవేణి, సిఐ సతీష్, ఎస్ఐ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి అన్ని సదుపాయాలు కల్పిస్తాం



గరిడేపల్లి, జూన్ 20(ప్రజా జ్యోతి):

దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి అన్ని సదుపాయాలు కల్పిస్తామని జిల్లా సాహిత విద్యా కో - ఆర్డినేటర్ రేణుక అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రత్యేక అవసరాల పిల్లల (భవిత/ఐఆర్పి) సెంటర్‌ను జిల్లా సాహిత విద్యా కోఆర్డినేటర్ రేణుక సందర్శించారు. సెంటర్‌లోని దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు,బోధనా విధానాలు,ఉపకరణాల వినియోగాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ రేణుక మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ప్రత్యేక అవసరాల పిల్లలకు అవసరమైన అన్ని ఉపకరణాలు,అలవెన్స్‌లు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి వారికి అనుగుణంగా శిక్షణ ఇవ్వడం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం భవిత సెంటర్లను మరింత బలోపేతం చేస్తామని, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని రేణుక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్,భూస వెంకటేశ్వర్లు, భవిత సెంటర్ ఐఆర్పి కోఆర్డినేటర్ అవంతిక,విద్యార్థుల తల్లి దండ్రులు,దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్నాతో కదిలిన విద్యాశాఖ.. ట్రినిటీలో పుస్తకాలు సీజ్

చౌటుప్పల్, జూన్ 20 (ప్రజా జ్యోతి): అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న యాజమాన్యాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

చౌటుప్పల్‌లోని ట్రినిటీ విద్యాసంస్థలో పాఠశాల ప్రాంగణంలోనే పుస్తకాల విక్రయాలను నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు చేపట్టిన ఆందోళనతో విద్యాశాఖ అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించారని తెలిపారు.

తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న పుస్తకాలను సీజ్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.

మండలంలో అనుమతులు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేసి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# గౌడలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి: ఎలుకట్టే విజయ్ కుమార్

మోతె జూన్ 20 ( ప్రజా జ్యోతి ):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో గౌడలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అర్హులైన గౌడులందరికీ మేనిఫెస్టో ప్రకటించిన నాటి నుంచి రూ.4,000 పింఛన్ అందించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మోతే మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు వద్ద నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గీత వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న అనేక మంది గౌడులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నప్పటికీ ప్రభుత్వాలు వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.

వృత్తి నిర్వహణలో మరణించిన లేదా గాయపడిన గౌడులకు వెంటనే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సూర్యాపేట జిల్లాకు ధర్మబిక్షం, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేర్లు పెట్టాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు జిల్లా కేంద్రాల్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గౌడ సొసైటీలకు భూములను కేటాయించి తాటి, ఈత వనాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల



పోరాట సమితి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కారింగుల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జలగం మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తాడూరు సైదులు గౌడ్, మామిడి సీతారాములు, తణుకునూరు అశోక్, జిల్లా కార్యదర్శిగా ఐతగాని జగన్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ముత్యం నరేష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తలూరి నారాయణ గౌడ్, బిక్కి బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చౌగాని శ్రీనివాస్ గౌడ్, దంతూరి సోమన్న గౌడ్, తాడూరి లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాల దందా బంద్ కావాలి.. ఫీజుల నియంత్రణ చట్టం రావాలంటూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన

మిర్యాలగూడ, జూన్ 20,(ప్రజాజ్యోతి): భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజులునియంత్రించాలనికోరారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాం సైతం విద్యార్థులకు అమ్ముతూ విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని వారి గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒక నర్సరీ విద్యార్థి దగ్గర పదిహేను ఇరవై వేల రూపాయలు మరియు పదవ తరగతి విద్యార్థుల దగ్గర వేలాది రూపాయలు వరకు వసూళ్లు చేస్తున్నారని ఇలా ఉండటం ద్వారా విద్య అనేది పేద వారికి అందని ద్రాక్ష లాగా మారిందని వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురాకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ముసుగులో నడుస్తున్న ఖమ్మం శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆగడాలకు అడ్డుఅదుపులేకుండా పోయిందని అన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాల తోక పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ సీబీఎస్ఈ కర్కులం అంటు తల్లి దండ్రుల ను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఏసీబీ దాడులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలలో ర్యాంక్ యాపులు రకరకాల పేర్లు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతున్నారని అన్నారు. తక్షణమే నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో పుస్తకాలను అమ్ముతున్న పాఠశాలల గుర్తింపులను రద్దు చేయాలని పాఠశాలలు గుర్తింపు రెన్యువల్ చేయని పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థులను బస్సుల్లో పరిమితికి మించి ఎక్కించుకోవడం వల్ల విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఇట్టి విషయంపై జిల్లా విద్యాశాఖాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, శివ, రవి, శ్రీకాంత్ ఝాన్సీ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# నీట్ రీ ఎగ్జామినేషన్ కు పటిష్ట భద్రత ఏర్పాట్లు..

**పరీక్ష కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 అమలు..**

**పరీక్షల సమయంలో జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలి..**

**అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు మధ్యాహ్నం 1:30 గంటల తర్వాత అనుమతి లేదు..**

**అడిషనల్ ఎస్పీ రమేష్**





నల్గొండ జూన్ 20,(ప్రజా జ్యోతి )
నీట్ యూజీ రీ ఎగ్జామినేషన్ ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అడిషనల్ ఎస్పీ రమేష్ తెలిపారు. నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో శనివారం సమీక్ష సమావేశంలో నీట్ పరీక్షలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా చేపట్టవలసిన భద్రత చర్లపై ఏ ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు జిల్లాలోని మొత్తం ఏడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అన్ని కేంద్రాల వద్ద నిగా భద్రత చర్యలను కట్టుదిట్టం చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని మధ్యాహ్నం ఒకటిన్నర గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని తెలిపారు పరీక్షల కేంద్రాల వద్ద ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో నల్గొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య,నార్కెట్ పల్లి సీఐ సురేష్,వివిధ పోలీస్ స్టేషన్లో ఎస్సై లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 464 కేసుల పరిష్కారం

మిర్యాలగూడ, జూన్ 20, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణం కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో 464 కేసులు పరిష్కరించారు. తోలుత ఐదవ అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖర్ రావు శనివారం ప్రారంభించి మాట్లాడుతూ రాజీమార్గంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పరిష్కరించుకుని ప్రశాంత జీవనం గడపాలని అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖర్ రావు కోరారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం. అర్జున్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి పి.పవన్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.లావణ్యారాణి,
రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.అరుణ్ తేజ లోక్ అదాలత్ సందర్భంగా వారి వారి కోర్టుల్లో కేసులను పరిష్కరించారు. కక్షిదారులు వివిధ ప్రాంతాల నుండి రావడంతో అందరికీ కూడా పులిహోర, వాటర్ బాటిల్స్ వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు భవిరిశెట్టి స్వప్న పంపిణీ చేశారు. పులిహోర పంపిణీ కార్యక్రమానికి అవకాశం కల్పించారు. అనంతరం ప్రెసిడెంట్ గౌరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లోక్ అదాలత్ కు హాజరైన కక్షిదారులకు ఫుడ్, మంచినీటి సౌకర్యం కల్పించాలని వాసవి క్లబ్ కపుల్స్ ను కోరగానే వెంటనే స్పందించి పులిహోర వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. వాసవి క్లబ్ కపుల్స్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ మధు స్వప్న వాసవి లీడర్లకు ధన్యవాదములు తెలిపారు కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ భవిరిశెట్టి మధు స్వప్న, రీజియన్ చైర్పర్సన్ ఓరుగంటి శ్యాంసుందర్, డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్ జోన్ చైర్పర్సన్ పాంపాటి రామలింగయ్య, కపుల్స్ క్లబ్ జాయింట్ సెక్రటరీ గుండా






రవి గుప్తా, మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈసరం కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ రాయారపు భాస్కర్ , లేడీ రిప్రజెంటివ్ బి జ్యోతి, కందిబండ శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు

# న్యాయవాదుల కృషి అభినందనీయం

**-సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యామసుందర్**

**హుజూర్ నగర్ జూన్ 20 (ప్రజా జ్యోతి)**

లోక్ అదాలత్ విజయవంతానికి స్థానిక న్యాయవాదులు చేసిన కృషి, కేసుల రాజీకి వారిచ్చిన సహకారం అభినందనీయమని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యామసుందర్ కొనియాడారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో ఆయన కక్షిదారులు, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబ వివాద కేసు పరిష్కారమైనట్లయితే ఆ కుటుంబ జీవనశైలి మారడమే కాకుండా దానికి అనుసంధానంగా ఉన్న మరొక 4,5 కేసులు రాజీ అవుతాయని కాబట్టి కుటుంబ వివాదాల కేసులను రాజీ చేసుకునే విధంగా భార్యాభర్తలను ఒప్పించాలని న్యాయవాదులకు ఆయన సూచించారు. అలాగే బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల విషయంలో బ్యాంకు అధికారులు వాయిదా పద్ధతులలో చెల్లించటానికి అనుమతించాలని కోరారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల రాజీకి న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో విడికాగితముల కేసు ఒకటి, రోడ్డు ప్రమాద పరిహారం



కేసు ఒకటి, 90 క్రిమినల్ కేసులు, 05 సివిల్ కేసులు రాజీ అయ్యాయి. కక్షిదారులు వివిధ కేసులలో తమ నేరాలను అంగీకరించడంతో 13 లక్షల 88 వేల 50 రూపాయలను జరిమానాగా న్యాయమూర్తులు విధించగా కక్షిదారులు అట్టి పైకాన్ని న్యాయస్థానాలకు చెల్లించారు. బ్యాంకులకు చెల్లించవలసిన బకాయిల రూపంలో 18 లక్షల 9 వేల 400 రూపాయిలను కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నారపరాజు శ్రీనివాసరావు, రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మీసాల అంజయ్య, నాగేష్ రాథోడ్, షమీన, చనగాని మహేష్, బుడిగె నరేష్, శ్రీను నాయక్, పాలేటి శ్రీనివాసరావు, రామ లక్ష్మారెడ్డి, గొట్టే ప్రశాంత్, కుక్కడపు సైదులు, దాసరి మోహన్, ఆసోజు రామారావు, ఏజిపి సురేష్ కుమార్, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 20, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ ఆధ్వర్యంలో యోగ దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ ప్రతినిత్యం యోగ



నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు యోగాన్ని అలవాటుగా మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణి, యోగ శిక్షకులు సిలివేరు సైదులు, బొడ్డుపల్లి సైదులు, వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేష్, శివ, చిలువేరు రమ్య శంకర్, ఉపాధ్యాయులు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి



పెన్‌పహాడ్, జూన్ 20, (ప్రజా జ్యోతి):

ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వేణుధవ్ రావు పిలుపునిచ్చారు. శనివారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బూత్ లెవల్ ఏజెంట్స్ అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్డీవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో బి.ఎల్.ఎల పాత్ర కీలకమన్నారు. అధికారులు, ఏజెంట్లు సమన్వయంతో పనిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు ఓటరు జాబితా సవరణకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు మండల వ్యాప్తంగా ఇంటింటి గణన (హౌస్ టు హౌస్ సర్వే) నిర్వహిస్తామన్నారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని పేర్కొన్నారు. అదే రోజు నుండి ఆగస్టు 30 వరకు క్లెయిములు, అభ్యంతరాల దాఖలుకు అవకాశం ఉంటుందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను జూలై 31 నుండి సెప్టెంబర్ 28 లోపు పరిష్కరించి, అక్టోబర్ 1న అంతిమ ఓటరు జాబితాను విడుదల చేస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. రాజశేఖర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాసులు పాల్గొని ఏజెంట్లకు శిక్షణ, అవసరమైన సూచనలు అందించారు. సమావేశంలో బి.ఎల్.ఓ సూపర్‌వైజర్లు నవీన్ ఏఎస్ఓ, సీనియర్ అసిస్టెంట్ రాధ, ఆర్ ఐ అజీజా, రంజిత్ రెడ్డి, మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ్ జన్మదిన వేడుకలు

మునగాల జూన్ 20 ప్రజా జ్యోతి

రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో శ్రీరామ్ నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నాయకులు నల్లపాటి మారుతి మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశ సేవకై యుద్ధ విమానాలను నడిపి దేశ రక్షణలో అనేకసార్లు భాగస్వాములు అయ్యాడని, ప్రస్తుతం రాష్ట్ర పరిపాలన వర్గంలో తనదైన శైలిలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతూ దేశంలోనే ఆదర్శ మంత్రిగా పేరుగాయించాడని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకై పలు రకాల పేరుగాంచిన కంపెనీల ఆధ్వర్యంలో జాబు మేళాలు నిర్వహించి యువతకు ఆదర్శం అయ్యాడని అన్నారు. రాష్ట్రంలో కోదాడ మరియు హుజూర్నగర్ నియోజకవర్గాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఉత్తమ్ దంపతులు చేపట్టిన కార్యక్రమాలు ఎందరికో మార్గదర్శకమయ్యాయని ఆయన అన్నారు. జన్మదిన వేడు కలలో భాగంగా ఉత్తమ్ చిత్రపటం దగ్గర బాణాసంచాలు కాల్చుతూ ఆనందాల నడుమ కేక్ కట్ చేసి యూత్ సభ్యులు ఒకరికొకరు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ను వీడి కారెక్కిన మాజీ జవాన్, అనుచర వర్గం



పెన్‌పహాడ్ జూన్ 20 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు

సూర్యాపేట నియోజకవర్గ మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సమక్షంలో పెన్‌పహాడ్ మండలం నాగులపహాడ్ గ్రామానికి చెందిన మాజీ జవాన్ ఏపూరి నాగేష్‌తో పాటు ఆయన అనుచర వర్గం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మీసాల రమేష్, ఒగ్గు సైదులు, మామిడి నాగరాజు, మీసాల నవీన్, మీసాల నాగరాజు, మామిడి రమేష్, మీసాల శ్రీనివాస్, మీసాల బాలగోపి, కొండ గణేష్, ఆడెపు సైదులు తదితరులతో పాటు మరో 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్ రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరామ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మండాది నాగేష్, పరెడ్డి సీతారాం రెడ్డి, నాగులపహాడ్ గ్రామ సర్పంచ్ సంకరమద్ది నిరంజన్ రెడ్డి, ఉపసర్పంచ్ రాయి రమేష్, వార్డు సభ్యుడు కొండ గోవర్ధన్, నంద్యాల వెంకట్ రెడ్డి, రాయల శ్రీనివాస్, సంకరమద్ది మధుసూదన్ రెడ్డి, పోగుల జానీ, కుకటపు నాగరాజు, కొండ నాగయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జూలకంటి రాజశేఖర్ రెడ్డి, కీర్తి వెంకట్రావు గౌడ్, తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "పార్టీ బలోపేతమే లక్ష్యంగా వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరడం పార్టీకి మరింత బలం చేకూర్చింది. రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి" అని పేర్కొన్నారు.

# అసత్య ప్రచారాలతో వ్యక్తుల ప్రతిష్ఠను దెబ్బతీయొద్దు

### ఎస్సై గోపికృష్ణపై చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్న శ్రీదేవి కుటుంబసభ్యులు

### దృశ్యపచారాన్ని ఖండించిన ప్రజా దళిత సంఘాలు

పెన్‌పహాడ్ జూన్ 20 (ప్రజా జ్యోతి):

వ్యక్తిగత విభేదాలు, కుటుంబ సమస్యలను ఆసరాగా చేసుకుని నిరాధార ఆరోపణలు చేయడం వల్ల అమాయకుల ప్రతిష్ఠ దెబ్బతింటుందని జల్మాల్‌కుంట తండాకు చెందిన శ్రీదేవి పేర్కొన్నారు. తన భర్త గత రెండు సంవత్సరాలుగా కుటుంబ బాధ్యతలను విస్మరించి, తమను మరియు తన అత్తమామలను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పెన్‌పహాడ్ ఎస్సై గోపికృష్ణపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆమె స్పష్టం చేశారు. శ్రీదేవి మాట్లాడుతూ, గోపికృష్ణ తమ కుటుంబానికి 2013 సంవత్సరం నుంచే పరిచయస్తుడని, కుటుంబ స్నేహితుడిగా మాత్రమే మెలిగారని తెలిపారు. తమ కుటుంబానికి అవసరమైన సందర్భాల్లో సహాయం చేసినప్పటికీ, ఎప్పుడూ హద్దులు దాటి ప్రవర్తించలేదని పేర్కొన్నారు. అవసరమైన సమయంలో ఒక పాత మొబైల్ ఫోన్ కావాలని అడగగా, ఆయన స్పందించి ఒక పాత ఫోన్ ఇచ్చారని చెప్పారు. ఆ ఒక్క విషయాన్ని ఆధారంగా చేసుకుని తమ మధ్య అక్రమ సంబంధం ఉందంటూ ప్రచారం చేయడం బాధాకరమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా శ్రీదేవి అత్తమామలు కూడా స్పందించారు. గోపికృష్ణకు మంచి వ్యక్తిత్వం ఉందని, ఆయనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఆయన తమ ఇంటికి వచ్చి అనుచితంగా ప్రవర్తించిన సందర్భం ఒక్కటైనా లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. తమ కుమారుడు సుధాకర్ కొందరు వ్యక్తుల ప్రభావానికి లోనై ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సమస్యలను పరిష్కరించుకునే బదులు, ఇతరుల ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, ఎస్సై గోపికృష్ణపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని వారు డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణల వల్ల ఒక వ్యక్తి ఉద్యోగ జీవితంతో పాటు సామాజిక గౌరవం కూడా దెబ్బతింటుందని పేర్కొంటూ, నిజానిజాలు తేల్చి గోపికృష్ణకు న్యాయం చేయాలని కోరారు. ్యక్తిగత కక్షలు, కుటుంబ విభేదాలను పక్కనబెట్టి వాస్తవాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని అధికారులు చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



హాలియా,జూన్20(ప్రజా జ్యోతి)

అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు అవుతాయని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 2,4,7,8,10,11 వార్డులలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ పనులను ప్రారంభించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సురక్షితమైన,శాశ్వత నివాసాన్ని ఈ అందిస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మున్సిపాలిటీని గుడిసెలు లేని మున్సిపాలిటీ గా మార్చడమే సంకల్పమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు 298 ఇండ్లు విజయవంతంగా భూమి పూజలు పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు.సొంత ఇంటి కల నెరవేరుతుండడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,దేపావత్ ప్రసాద్ నాయక్,యేసు రాజు,నకిరేకంటి సైదులు,మజాహర్ మొయినుద్దీన్, పిల్లి ఆంజనేయులు,ఎడవల్లి రంజిత్,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా శ్రీరమణ జిరాక్స్ సెంటర్ ప్రారంభం..

ప్రజలకు ఒకేచోట నాణ్యమైన సేవలు అందిస్తా..

బాండ్ పేపర్స్ నోటరీ తయారు చేయబడును..

మందుగుల శ్రీ రమణ

నల్గొండ, జూన్ 20, (ప్రజా జ్యోతి ):

నల్గొండ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరమణ జిరాక్స్ సెంటర్ ను ఘనంగా ప్రారంభించారు. ప్రజలకు ఒకేచోట నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా జిరాక్స్ సెంటర్ నిర్వాహకులు మందుగుల శ్రీ రమణ మాట్లాడుతూ.. జిరాక్స్ సేవలతో పాటు వాట్సాప్ ప్రింట్లు, బాండ్ పేపర్లు, నోటరీ, లీగల్ పేపర్లు, ఇతర డాక్యుమెంట్ ప్రింటింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగార్థులు, న్యాయవాదులు, సాధారణ ప్రజలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం సమీపంలోనే కేంద్రం ఉండటంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు సులభంగా సేవలను పొందగలరని నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




# జర్నలిస్టులపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి..

## డీఎస్పీకి జర్నలిస్టుల సంఘం వినతి..

## వార్తలు రాసే పాత్రికేయుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే...ఉపేక్షించేది లేదు.

## జర్నలిస్ట్ సంఘాల నాయకులు డిమాండ్..

నల్గొండ, జూన్ 20, (ప్రజా జ్యోతి ): జర్నలిస్టులపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తూ, అసలు జర్నలిస్టులను నకిలీ జర్నలిస్టులుగా చిత్రీకరించే ప్రయత్నాలను ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జనం సాక్షి దినపత్రిక నల్గొండ జిల్లా బ్యూరో ఓడపల్లి మధుపై కొందరు వ్యక్తులు నిరాధార ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి సేవ చేస్తున్న పాత్రికేయులపై ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో వార్తలు రాసే పాత్రికేయుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించకూడదని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే చర్యలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు.వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన డీఎస్పీ శివరాం రెడ్డి, అసత్య ప్రచారం చేస్తున్న వ్యక్తులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ



కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గుండగొని జయశంకర్, గాదె రమేష్, నకరబోయిన మల్లేశంయాదవ్, గుండాల యాదగిరి, సలీం, అల్లి మల్లికార్జున్, దండంపల్లి రవి, వెంకట మధు, కుషాల్, శంకర్, హరి, సుధాకర్, ఎండీ కలీమ్ ఖాన్, నవీన్, సైదులు, శివ, సూర్య,సాగర్,వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల ఆర్థిక సాయం

రామన్నపేట, జూన్20 ప్రజా జ్యోతి

మండలంలోని బాచుప్పల తుర్కపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అతని కుటుంబ సభ్యులకు 40 వేల రూపాయల ఆర్థిక సాయం సర్పంచ్ చల్ల వరలక్ష్మి పిచ్చిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు పెసరి జాన్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెసరి శ్రీకాంత్ రెడ్డి కూడా 5000 రూపాయల చొప్పున 10వేల రూపాయలు చెరుకు సోమయ్య కుటుంబానికి అందజేశారు. అదే గ్రామానికి చెందిన



బాసాని మల్లయ్య ఇటీవల మరణించారు వారి కుటుంబానికి కూడా ఎమ్మెల్యే వేముల వీరేశం పదివేల రూపాయల ఆర్థిక సాయం సర్పంచ్ చల్ల వరలక్ష్మి పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చల్లా వెంకటరెడ్డి, చిట్టిమల్ల అంజయ్య, వెంకట చారి, మల్లయ్య, నర్సిరెడ్డి, వెంకటయ్య, బాసాని శ్రీను, అంజయ్య, లింగయ్య, యాదయ్య, నరసింహ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

బిజెపి మండల అధ్యక్షులు బంద మధుకర్ రెడ్డి

రామన్నపేట, జూన్ 20 (ప్రజా జ్యోతి)

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రామన్నపేట జూనియర్ కళాశాలలో మార్నింగ్ 6 గంటల 30 నిమిషాలకు యోగ డే దినోత్సవం నిర్వహించబడుతుందని బిజెపి మండల అధ్యక్షులు బంద మధుకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రామన్నపేటలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని యోగ అనేది శరీర దృఢత్వాన్ని పెంపొందించడం మానసిక అస్థిరతను పోగొట్టడం లో గొప్ప సాధనగా దీన్ని భావించవచ్చు అలాంటి యోగాన్ని మన జీవన విధానంలో రోజువారి సాధనగా మలుచుకొని యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రామన్నపేట జూనియర్ కళాశాలలో నిర్వహించబోయే యోగా దినోత్సవం లో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని కోరారు.

